# సీఎంఆర్ బియ్యం త్వరగా అందజేయాలి

- లేకుంటే చర్యలు తప్పవు
- అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు
- డీఎస్‌వో, మిల్లర్లతో సమీక్ష సమావేశం

గద్వాల, డిసెంబర్ 13: 2022-2023 యాసంగి సీజన్ కు సంబంధించిన సీఎంఆర్ బియ్యాన్ని ప్రభుత్వానికి త్వరగా అంద జేయాలని అదనపు కలెక్టర్ చీర్ల శ్రీనివాసులు మిల్లర్లను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీలోని తన చాంబర్‌లో డీఎస్‌వో రేవతితో కలిసి మిల్లర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2 022-2023కు యాసంగి, వానాకాలం సీఎంఆర్ బియ్యా న్ని ప్రభుత్వానికి అంద జేయాలని లేకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి రోజూ మిల్లర్ల నుంచి 20 ఏసీకేలు ప్రభుత్వానికి అంద జేయాలని లేకుంటే మిల్లులను సీజ్ చేస్తామని హెచ్చరించారు. వానాకాలంకు సంబంధించి వారం రోజుల్లో 100శాతం బియ్యం సేకరించేలా చర్యలు తీసుకోవాలని డీఎస్‌వో, సివిల్‌సప్లయ్ మేనేజర్‌ను ఆదేశించారు. ఇంత వరకు 2022-2023 వానాకాలం సీజన్‌కు సంబంధించి 68శాతం బియ్యం సేకరణ జరిగిందని ఇంకా 32 శాతం మిల్లర్ల నుంచి రావాలని వాటిని త్వరగా ఇచ్చేలా చూడాలని డీఎస్‌వోకు సూచించారు. జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందంతో ప్రతి మిల్లును తనిఖీ చేసి మిల్లులో ఎంత ధాన్యం ఉంది, ఇప్పటి వరకు ప్రభుత్వానికి ఎన్ని బియ్యం అందజేశారో పరిశీలించి నిర్లక్ష్యం చేస్తున్న మిల్లర్లపై చర్య తీసుకోవాలన్నారు. ఇంత వరకు ఎలాంటి పురోగతి లేని పుటా న్‌దొడ్డికి చెందిన లక్ష్మీనర్సింహా రైస్ మిల్లు యజమానులపై అదనపు కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో పురోగతి ఉండాలని లేకుంటే మిల్లు సీజ్ చేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీలు కేశవ్, మంగమ్మని ఆదేశించారు. యాసంగికి సంబంధించి ధాన్యం కేటాయింపుల్లో ఉన్న 34 మిల్లర్ల నుంచి డిసెంబర్ 12నాటికి కేవలం 5 శాతం మాత్రమే బియ్యం సేకరణ జరిగిందని ఈ యాసంగిలో కూడా పురోగతి సాధించాలన్నారు. జిల్లాలో రా రైస్‌కు సంబం ధించిన 30 మిల్లులు పని చేస్తున్నాయని,బాయిల్డ్‌రైస్‌కు సంబంధించి 5మిల్లులు ఉన్నాయని జిల్లా సివిల్ సప్లయ్ అధికారి అదనపు కలెక్టర్‌కు వివరించారు. సమావేశంలో డీఎస్‌వో రేవతి, మేనేజర్ విమల, మిల్లర్లు పాల్గొన్నారు.



సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీనివాసులు

## ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు ఎంపీడీవోల శుభాకాంక్షలు



ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీడీవోలు

ఉండవెల్లి, డిసెంబర్ 13 : నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డిని నియోజకవర్గంలోని వివిధ మండలాల ఎంపీడీవోలు బుధవారం మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకే అందజేసి శుభాకాం క్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి ఎమ్మెల్యే, ఎమ్మెల్సీకి వివరించారు. అలాగే తెలంగాణ ఉద్యోగులకు ప్రభుత్వం మంజూరు చేసిన హెల్త్‌కార్డులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లాలో చెల్లుబాటు అయ్యేవిధంగా చూడాలని కొరారు. కార్యక్రమంలో ఎంపీడీవోలు రమణరావు, రవీందర్, గోవిందరావు, రాఘువ, సాయిప్రకాశ్ తదితరలు పాల్గొన్నారు.

## కస్తూర్బా పాఠశాలల తనిఖీ

వడ్డేపల్లి, డిసెంబర్ 13 : మండలంలోని కస్తూర్బా పాఠశాల, కళాశాలను బుధవారం ప్యానెల్ టీం బృందం తనిఖీ చేసింది. ఈ సందర్భంగా వారు రికార్డులు, రిజిస్టర్లు, విద్యార్థుల హాజరు పట్టిక, మార్కుల జాబితా, ఆన్‌లైన్ జూమ్ తరగతుల రిజస్టర్లు, ల్యాబ్‌లను పరి శీలించారు. అనంతరం ప్రతి తరగతి గదిని సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. కార్యక్రమంలో కస్తూర్బా ప్రత్యేకాధికారి పద్మ, ప్యానెల్ బృందం జీహెచ్‌ఎం నిర్మలా జ్యోతి, నాగరాజు, ఊషన్న, భాస్కర్, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

### అయిజలో..

అయిజ, డిసెంబర్ 13 : పట్టణంలోని కేజీబీవీ పాఠశాలను బుధవారం జీహెచ్‌ఎం బేబికళతో కలిసి ప్యానల్ టీం సందర్శించింది. ఈ సందర్భంగా వారు విద్యార్థినుల విద్య ప్రగతి, రాబోవు పదో తరగతి, ఇంటర్ పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధత చేస్తున్న తీరు, పాఠశాలలోని సమస్యలు, విద్యార్థినులకు అంద జేస్తున్న భోజనం, సౌకర్యాలు తదితర వాటిని పరి శీలించారు. పాఠశాలలో విద్యార్థినులకు సరిపడా సౌకర్యాలు లేని విషయం ఉన్న తాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎంపీవో నర్సిం హులు తెలిపారు. కార్యక్రమంలో ప్యానల్ టీం సభ్యులు నర్సిం హులు, భీమేశ్వర్‌రెడ్డి, లక్ష్మిరెడ్డి, శివశంకర్‌రెడ్డి, సంపూర్ణ, వెంకటేశ్, అహ్మద్ హుస్సేన్, ఎస్‌వో చెన్నబసమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలను పనికి పంపించొద్దు

కేటీ దొడ్డి, డిసెంబర్ 13 : చదుకుకునే పిల్లలను పనికి పంపించి వారి భవిష్యత్ నాశనం చేయొద్దని ప్రధా నోపా ధ్యాయుడు స్వామి అన్నారు. బుధవారం మండలంలోని పాగుంట గ్రామంలో సీఆర్‌పీ యుగేందర్‌తో కలిసి ఆయన బడీడు పిల్లలను పాఠశాలకు పంపించాలంటూ ఇంటింటికీ తిరిగి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఆరుగురు బడిబయటి పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి పాఠశాలలో చేర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాకేశ్, రఘు, ఎండీ నయూం తదితరులు పాల్గొన్నారు.

## పంటల నమోదు పక్కాగా ఉండాలి

- జిల్లా వ్యవసాయాధికారి గోవింద్‌నాయక్

మానవపాడు, డిసెంబర్ 13: రబీలో సాగు చేసిన పంటల వివరాలు పక్కాగా నమోదు చేయాలని జిల్లా వ్యవసాయాధికారి గోవింద్ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో 7 మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ సహాయ సంచాలకులు, జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి, ఆయా గ్రామాల ఏఈవోలు, సాంకేతిక వ్యవసాయాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్తగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన వారి వివరాలు నమోదు చేయాలని, రైతుబంధు అకౌంట్ నెంబర్ మార్చుకోవాలనే వారి వివరాలు, రైతుబీమా కోసం చనిపోయిన వారి వివరాలు, 2023-24 యాసంగి పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. పీఎం కిసాన్‌కు సంబంధించి ఈకేవైసీ, ఎన్‌పీసీఐ మ్యాపింగ్ త్వరగా చేపట్టాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారులు వెంకటలక్ష్మి, అశ్విని, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవు

- అడిషనల్ డీఆర్డీవో నాగేంద్రం

రాజోళి, డిసెంబర్ 13: ఉపాధి హామీ పనుల్లో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని అదనపు డీఆర్డీవో నాగేంద్రం కార్యదర్శులను హెచ్చరించారు. బుధవారం రాజోళి మండల కేంద్రంలో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా 2022-2023సంవత్సరంలో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించిన రికార్డులను పరి శీలించారు. హరితహారం మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహించిన ఏపీవో, సంబంధిత పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులిచ్చారు. ఎండిన మొక్కల చోట వేరే మొక్కలు మూడు రోజుల్లో నాటాలని హెచ్చరించారు. పనుల్లో నిర్లక్ష్యం వహించిన వారికి పెనాల్టీ వేసి వసూలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో గోవింద్‌రావు, విజిలెన్స్ అధికారి శ్రీనివాసులు, అంబుడ్స్ మెన్ జమ్మన్న, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలి

మల్దకల్, డిసెంబర్ 13: 18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందేలా బీఎల్‌వోలు భాధ్యత వహించాలని తాసీల్దార్ హరికృష్ణ అన్నారు. బుధవారం ఆయన తాసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా బాధ్యతగా పని చేయాలని సూచించారు. 2024 జనవరి 1 నాటికి 18 ఏండ్లు పూర్తైన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకునేలా చూడాలన్నారు. అలాగే గ్రామంలో శాశ్వత నివాసం లేని వారు, మృతి చెందిన వారి పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించాలని, ఓటరు జాబితాలో ఫొటోలు సరిగా లేనివారివి సరి చేయాలని సూచించారు. సమావేశంలో బీఎల్‌వోలు పాల్గొన్నారు.

## ఓటరు నమోదుకు దరఖాస్తు చేసుకోవాలి

గట్టు, డిసెంబర్ 13: గ్రామ పంచాయతీ, పార్లమెంట్ ఎన్నికలు సమీపంలో ఉన్నందున జనవరి 1వ తేదీ నాటికి 18 ఏండుల నిండిన యువతీ యువకులను ఓటరు నమోదుకు దరఖాస్తు చేయించాలని తాసీల్దార్ ధనుంజయ బీఎల్‌వోలకు సూచించారు. బుధవారం మండల కాంప్లెక్స్‌లోని సమావేశపు హాల్‌లో ఆయన బీఎల్‌వోలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫాం7, ఫాం8లపై కూడ దృష్టి పెట్టాలన్నారు. డబుల్, చనిపోయిన వారిని గుర్తించి నిబంధనల ప్రకారం వారి పేర్లను తొలగించాలన్నారు. ఓటరు నమోదులో స్థానికులనే గుర్తించాలని, ఇతర ప్రాంతాల నుంచి వచ్చి ఓటరు నమోదుకు ప్రయత్నిస్తే అట్టి వారిని గుర్తించి వారికి అర్హత లేదని తేల్చిచెప్పాలన్నారు. కొత్త పోలింగ్ కేంద్రాలకు కూడ ఇప్పుడు అవకాశం ఉందని, ఈ అవకాశం సద్వినియోగం అయ్యేటట్లు చూడాలన్నారు. సమావేశంలో డీటీ సీహెచ్ రవికుమార్, ఎంఆర్ఐ శ్రీనివాసులు, ఏఎస్‌వో శ్రీనివాస్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వరాహాంజనేయస్వామి ప్రభోత్సవం



ప్రభపై ఊరేగుతున్న ఆంజనేయస్వామి

అయిజ, డిసెంబర్ 13 : మండలంలోని కొత్తపల్లి గ్రా మంలో కొలువుదీరిన వరాహాంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం రాత్రి స్వామివారి ప్రభోత్సవం వైభంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలతో అందంగా అలంకరించిన ప్రభపై స్వామివారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి నందికోళ్లు, భాజా భజంత్రీ, మేళ తాళాల మధ్య ఊరేగించారు. బుధవారం ఉదయం స్వామివారికి తుంగభద్ర నదీ జలాలు, పంచామృతాభిషేకం చేశారు. రాత్రి 12 గంటలకు స్వామివారి రథోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

### నేడు అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీలు

వరాహాంజనేయస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం అంతర్రాష్ట్ర బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీలకు తెలంగాణ, ఆంధ్రా, కర్ణాటక రాష్ట్రాల నుంచి ఎద్దులు తరలిరానున్నట్లు వారు తెలిపారు.


**Before the Hon'ble Arbitrator / Dy. Registrar of Chits at Mahabubnagar**
**ARB. Claim No.261 of 2022**

**Between**
SHRIRAM RAGHAVENDRA CHITS PVT LTD, Mahabubnagar. ... **Disputant**
And
Thirupathaiah and others ... **Opponents**

**NOTICE**

To
1) Thirupathaiah S/o Veerachary, aged 30 years, Occ: Business, R/o H.No.1-77, Gudigandla (V), Makthal (M), Narayanapet (D).
2) V. Hanmappa S/o V. Narsimulu, aged 32 years, Occ: Secondary Grade Teacher, O/o Primary School, at Ramasamudram (V), Makthal (M), Narayanpet (D), R/o H.No.1-33, Joulapuram (V), Makthal (M), Narayanapet (D).
3) M. Ram Mohan S/o M. Buggaiah, aged 47 years, Occ: Junior Assistant O/o Agriculture Office at Mahabubnagar R/o H.No.5-4-85/11, Makalabanda, Mahabubnagar town & Dist.
4) Raghuvarma Goud S/o Khajan Goud, aged 32 years, Occ: Secondary Grade Teacher, O/o M.P.P.S. at Patherched (V), Narwa (M), Narayanapet (D), R/o H.No.2-35, B.C Colony Raicode (V), Narwa (M), Narayanapet (D) **Opponents**

Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P. Chit Fund Act. and Rules of 2008 against you and others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No.7-5-108/2/A, back side of Telephone Exchange, Venkateshwara Colony, Mahabubnagar on **23-12-2023** at **11-30A.M.** for your appearance, in person or through an Advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the Claim will be decided ex-parte.

**"By the order of the Arbitrator"**
Mahabubnagar

**S. MALLA REDDY** Advocate
H.No.8-6-212, Padmavathi Colony
Mahabubnagar . Cell No.9000002415



**VIVEKANANDA COLLEGE OF EDUCATION (B.Ed)**
Chattanpally, Shadnagar,Ranga Reddy-Dist, PIN: 509216.
Approved by NCTE, Recognized by Govt. of T.S. Affiliated to Palamuru University
COLLEGE CODE:VKNS WEBSITE: www.vivekanandaedu.in

**Applications are invited from Eligible candidates B.Ed-Two Year Admission Notification for 2023-25 Under Management Quota ('B' Category 25%)**

| Mathematics | Physical Science | Bio-Science | English | Social Studies |
|---|---|---|---|---|
| 06 | 02 | 05 | 03 | 09 |

**Eligibility:**
1. OC Students -50% in Degree/P.G.
2. B.C, SC, ST& PH Students - 40% in Degree/P.G.
3. Candidates should have secured a minimum of 50% marks in B.E/B.Tech
4. TSEd-Cet-2023 Qualified.

**Last date: 18-12-2023**
Contact Numbers: 9392639172, 9866 958 815, 9441075189 Sd/- SECRETARY



**NALANDA COLLEGE OF TEACHER EDUCATION (B.Ed)**
MALLEBOINPALLY, JADCHERLA, MAHABUBNAGAR (Dist.) - 509301
(Recognized by Govt. of T.S. Approved by NCTE, Affiliated to Palamuru University)

**ADMISSION NOTIFICATION FOR THE YEAR 2023-2024 UNDER CATEGORY 'B' SEATS - 25% ( MANAGEMENT QUOTA)**
Contact : 7013950980, 7981709133

Applications are invited from eligible candidates in B-Category for admission in to B.Ed. course for the academic year 2023-24
1) MATHEMATICS & PHYSICAL SCIENCE - 04 3) BIOLOGICAL SCIENCE - 02
4) SOCIAL STUDIES - 05 5) ENGLISH - 01

**ELIGIBILITY :** 1) TS Ed.CET-2023 Qualified with Rank
2) Candidates should have secured 50% of marks either in Bachelors Degree i.e., B.A/ B.Sc./ B.Com/ B.Sc. (Home Science) / BCA/BBM and or in the Masters Degree or any other qualifications equivalent thereto.
3) Bachelors in Engineering or Technology with specialization in Science and Mathematics with 55% aggregate marks or any other equivalent qualification.
4) The candidates belonging to reserved categories viz., SC/ST/BC and other reserved categories should have secured 40% marks in the qualifying examinations.

Applications form can be obtained from the college on or before 18-12-2023. Sd/- CORRESPONDENT



నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**
★ రామకృష్ణ గ్రూపు (A.P, న్యూఢిల్లీ No.1)
శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు ఇంటి/వంటపని, బేబికేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గం.ల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5వేలు కమీషన్. 9281452762, 9515108830.
NT-314474

**ప్రకటన**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified 4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line 50/- Only
For Advertisement Enquiry Please Contact...
9182777641
9182777654
9182777794